ప్రజాశక్తి

శనివారం 1 జూన్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సజావుగా పెన్షన్ల పంపిణీకి చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా క్షేత్రస్థాయిలో పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. జూన్ 1వ తేదీ నుంచి చేపట్టాల్సిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీపై క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశనం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శుక్రవారం డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలవారీగా పెన్షన్ల సంఖ్య, డీబీటీ మొత్తం, డోర్ టు డోర్ పంపిణీకి బ్యాంకుల నుంచి డ్రా చేయాల్సిన నగదు, గ్రామ, వార్డు స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తదితరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి వద్ధులు, వితంతువులు, వికలాంగులు, డప్పు కళాకారులు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర కేటగిరీలకు చెందిన 2,36,726 పెన్షన్లలో 1,80,216 పెన్షన్ల మొత్తాన్ని డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 56,510 పెన్షన్లను లబ్ధిదారులకు డోర్ టు డోర్ విధానంలో ఇంటి వద్దనే పంపిణీ చేస్తామన్నారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్నవారికి, మంచం లేదా వీల్‌ఛైర్‌కు పరిమితమైన వారికి, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరుల వద్ద వితంతువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దనే పెన్షన్లు నగదు రూపంలో అందజేస్తామన్నారు. బ్యాంకు ఖాతాల్లో వివిధ కారణాల వల్ల నగదు జమకాని వారి జాబితాలు కూడా అందుబాటులో ఉన్నాయని, వారికి కూడా ఇంటివద్దే పెన్షన్లు పంపిణీ చేయనున్నామని వివరించారు. జూన్ 1న డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమచేసేందుకు, డోర్ టు డోర్ పంపిణీని జూన్ 3లోగా పూర్తిచేసేందుకు కషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. మేలో బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్ల కీలక భాగస్వామ్యం వల్ల జిల్లాలో పెన్షన్ల పంపిణీ విజయవంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందన్నారు. ఈసారి కూడా అదేవిధమైన కార్యాచరణను అనుసరించాలని సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌ల జోరు....

వార్త 2లో

అడుగంటిన కృష్ణమ్మ

- పాచిన నీరే తాగునీరు !
- శుద్ధి ప్రక్రియకు నిధుల కొరత ?
- పెరిగిపోతున్న అతిసార మృతులు, బాధితులు
- ఇప్పటికి అతిసారతో 8 మంది మృత్యువాత
- 50 మందికిపైగా బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ

కృష్ణా నదిలో నీరు అడుగంటడంతో ప్రజలు తాగునీటికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద నీటి మట్టం ఇటీవల కాలంలో ఎన్నడూ లేని స్థాయిలో తగ్గిపోవడంతో తాగునీటి సరఫరాలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. బ్యారేజి వద్ద 12 అడుగుల మేర నీటి మట్టం ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 7.9 అడుగులు మాత్రమే ఉంది. దీంతో పారుదల లేక బ్యారేజి వద్ద అడుగంటుతున్న నీటిలో పాచి (ఆల్గే), బురద

(మిగతా 2లో)

ఎనిమిదికి పెరిగిన మృతుల సంఖ్య

అతిసార సోకి తాజాగా ఇద్దరు మరణించడంతో గత పదిహేను రోజుల్లో మరణించిన వారి సంఖ్య ఎనిమిదికి చేరింది. వాంతులు, విరోచనాలతో బాధపడుతూ గురువారం రాత్రి ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పాయకాపురం రాధానగర్‌కు చెందిన చౌదరి కనకమ్మ (60), మొగల్రాజపురం గుమ్మడి వారి వీధికి చెందిన మెట్టు అంజమ్మ (70) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ రెండు ప్రాంతాలకు చెందిన సుమారు 50 మందికిపైగా బాధితులు వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ, ఇళ్ల వద్ద చికిత్స పొందుతున్నారు.

మృతుల కుటుంబాలకు సిపిఎం నేతల పరామర్శ

నగరంలో అతిసారతో మృతిచెందిన చౌదరి కనకమ్మ, మెట్టు అంజమ్మ కుటుంబాలను శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి తదితరులు పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు.... కలుషిత నీరు తాగి పలువురు అస్వస్థతకు

అంజమ్మకు నివాళులర్పిస్తున్న బాబూరావు

హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం మల్లికార్జున్‌పేటలో ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్‌లో,

(మిగతా 2లో)

నికోటిన్ నుంచి బయటపడండి

జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మత్తుపదార్థాల వల్ల కలిగే అనార్థాలను వివరించి ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులకు కారణమైన పొగాకు, గుట్కా, ఖైనీ వంటి మత్తుపదార్థాల నుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేలా ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముద్రించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు దెబ్బతినడమే కాకుండా కేన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారిలో అవయువాలు పాడై ప్రతి రోజు దేశవ్యాప్తంగా సగటున 3,500కు పైగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపకూడదనే నిబంధనను జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతీ యువకులు పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యామోహంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని సూచించారు. పిల్లలపై అనుమానం వస్తే వారికి పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పభావాలను వివరించాలన్నారు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థల ద్వారా కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో పొగాకు దుష్పలితాల అంశంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు వినియోగం, ధూమపానం అలవాటు ఉన్న వారితోపాటు వారి కుటుంబ సభ్యులు కూడా వ్యాధుల బారిన పడతున్నారన్నారు. పొగాకు

(మిగతా 2లో)

మార్గదర్శకాలకనుగుణంగా ఓట్ల లెక్కింపు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు నేతత్వంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు... పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రతి దశలో అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా సాగేందుకు నోవా, నిమ్రా కళాశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. అధికారులు, సిబ్బందికి నాణ్యతతో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్‌సీ), పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవోసీ), హోం ఓటింగ్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపీబీఎస్) ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపును అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యంత ప్రధానమన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ఒక్కో టేబుల్‌కు కేటాయించిన అధికారుల బందం పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫారం–13సీ, ఫారం–13ఏ (డిక్లరేషన్), ఫారం–13బీ స్థాయుల్లో రిజెక్షన్ల నిబంధనలు, డిక్లరేషన్‌లో సీరియల్ నంబరు, ఓటరు సంతకం, అటెస్టర్ సంతకం తదితరాలతో పాటు బ్యాలెట్‌లో మార్కింగ్, ట్యాబ్యులేషన్ తదితరాలకు సంబంధించిన అంశాలను కలెక్టర్ డిల్లీరావు వివరించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర, ఎన్నికల సిబ్బంది నోడల్ అధికారి ఎం.రజనీ కుమారి, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో ఓట్ల లెక్కింపుపై సూచనలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

భారాలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులు పోరాడాలి

సిపిఎం నేత సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లోకి కార్మికులు, ప్రజలు రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గ సి.పి.ఎం అభ్యర్థిగా చిగురుపాటి బాబురావు విజయాన్ని కాంక్షిస్తూ పనిచేసిన ఆటో కార్మికులకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం స్థానిక గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహించే పోరాటాల్లోకి ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున రావాలని కోరారు. కార్మికుల కోసం, కష్టజీవుల కోసం పనిచేసే వ్యక్తికి, డబ్బుతో గెలవాలనుకున్న వ్యక్తుల మధ్య ఈ ఎన్నికల్లో ప్రధానంగా పోటీ జరిగిందని తెలిపారు. ఎన్నికలతో సంబంధం లేకుండా సిపిఎం నిత్యం ప్రజల్లో ఉండి పనిస్తోందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో డబ్బు ఏరులై పారిందన్నారు. ఓట్లు కోసం వైసిపి, టిడిపి, బిజెపిలు వందల కోట్లు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశాయని పేర్కొన్నారు. డబ్బులు పెట్టి గెలిచిన తరువాత ప్రజలను గురించి పట్టించుకోరని అన్నారు. ఈనేపథ్యంలో ప్రజల ఆలోచనలు మారాలని, ప్రజల కోసం పనిచేసే వారిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.కోటయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నగర నాయకులు డి.తిరుపతయ్య, ఎ.వి రెడ్డి, డి. రాజారత్నం, విజ్జి భాస్కర్‌రావు, రాఘవ రావు, డి. కాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా సెల్ పనితీరు భేష్

ప్రజాశక్తి - విజయవాడ : సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుబంధ సోషల్ మీడియా సెల్ పనితీరు భేషుగ్గా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. నగరంలోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన నలుగురు బీఏ (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్) విద్యార్థులు కలెక్టరేట్‌లో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా సోషల్ మీడియా సెల్ కార్యకలాపాల్లో భాగస్వాములయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మే 19 వరకు ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు జి.స్నేహ, ఎం.సుధీష్ణ, జి.తన్యశ్రీ అన్షుల్ వర్మ, సయ్యద్ నసీమున్నీసాలకు కలెక్టర్ డిల్లీరావు శుక్రవారం కలెక్టరేట్‌లో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడారు.

హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించిన విఎంసి కమిషనర్

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని పలు ప్రాంతాల్లో ఇళ్ల నుండి తాగునీటి నమూనాలను తీసి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంజినీర్లు, సీనియర్ ల్యాబ్ అసిస్టెంట్లను సంప్రదించి తాగునీటిలో వచ్చే రంగు మార్పుల వల్ల ఎటువంటి అనారోగ్యం కలగదని నిర్ధారించారని తెలిపారు. అలాగే ప్రజలు తాగునీటిని శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఈపర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నికోటిన్ నుండి బయటపడండి

(మొదటి పేజీ తరువాయి)

వలన కలిగే దుష్ఫలితాలను ప్రజలకు ముఖ్యంగా యువతకు వివరించి అలవాట్లకు దూరంగా ఉంచాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఈకార్యక్రమంలో అరవ రమేష్, జోష్ ఆకత్, శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళ కళాశాల విద్యార్థులు జి.స్నేహ, ఎం.సుధీష్ను, జి.తన్యశ్రీ అన్షు వర్మ, పాల్గొన్నారు.

అడుగంటిన కృష్ణమ్మ

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతోంది. ఈ నీటినే విజయవాడ నగర ప్రజలకు సరఫరా చేస్తున్నారు. కానీ ముందుగా నది మూలం నుంచి ఇన్టేక్ వెల్స్ ద్వారా తీసుకున్న నీటిని శుద్ధి చేసి, దానికి ఆలం కలిపి, క్లోరినేషన్ చేసి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు పంపింగ్ చేయాలి. ఈ నీటిని క్లోరిన్, సోడియం హైపోక్లోరైట్‌తో మరింత శుద్ధి చేయాల్సి ఉంది. నీటిలో ఉండే బ్యాక్టీరియా, వైరస్, ఇతర సూక్ష్మజీవులు చనిపోవడానికి ఈ పద్ధతిని అనుసరిస్తారు. తద్వారా ప్రజలకు వ్యాధులు సంక్రమించకుండా ఉపయోగపడుతుంది. కానీ ఈ సుదీర్ఘ ప్రక్రియ విజయవాడ భవానీపురంలోని హెడ్‌వాటర్ వర్క్సులో పూర్తి స్థాయిలో జరగడంలేదని విమర్శలు వస్తున్నాయి. నగరంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న అతిసార మృతులు, బాధితుల సంఖ్యే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. బ్యారేజి ఎగువ నుండి నీటి ప్రవాహం ఆగిపోవడం, బ్యారేజి వద్ద క్రమంగా నీటి నిల్వ తగ్గిపోవడంతో నీటిని క్లోరినేషన్ చేసే ప్రక్రియ క్లిష్టంగా మారుతోంది. ఈ ప్రక్రియకు భారీ మొత్తంలో నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే విజయవాడ నగర పాలక సంస్థ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో నిధులు వెచ్చించలేకపోతోందని అధికారులే చెబుతున్నారు. ప్రధానంగా నగర ప్రజలకు హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నుండి కృష్ణానది నీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే రామలింగేశ్వర్‌నగర్‌లోని ప్లాంట్ వద్ద నుండి బోర్ల నీటిని పంపిణీ చేస్తున్నారు. నిధులు వెచ్చించలేని స్థితిలో ఉన్న విఎంసి నీటిని శుద్ధి చేయకుండా, పరీక్షించకుండా మురుగునీటినే ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పలు ప్రాంతాల్లో రంగుమారిన నీటిని మాత్రమే ప్రజలు కలుషితమైనట్లుగా గుర్తిస్తున్నారు. కానీ కనిపించని బ్యాక్టీరియాతో సాధారణ స్థితిలో ఉంటే నీటిని గుర్తించే పరిస్థితి లేదు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నుండి నీటిని పంపిణీ చేసేందుకు 45 ఎంజిడి (మిలియన్ గ్యాలన్ ఫర్ డే) సామర్థ్యంతో ఐదు ప్లాంట్లు ఉన్నాయి. రామలింగేశ్వర్‌నగర్ వద్ద 10 ఎంజిడి, గుణదల గంగిరెడ్డుల దిబ్బ వద్ద 47 ఎంఎల్‌డి ప్లాంటు ఉన్నాయి. గతంలో పుష్కర్ ఘాట్ వద్ద ఉన్న 3 ఎంజిడి ప్లాంట్‌ను అధికారులు మూసివేశారు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఉన్న ఐదు ప్లాంట్లలో 5 ఎంజిడి ప్లాంట్ ద్వారా పాత వన్‌టౌన్, కాళేశ్వరరావు మార్కెట్ ప్రాంతాలకు, మరో 5 ఎంజిడి ప్లాంట్ ద్వారా సింగ్‌నగర్లోని కొన్ని ప్రాంతాలకు, 8 ఎంజిడి ప్లాంట్ ద్వారా సింగ్‌నగర్‌కు, 11 ఎంజిడి ప్లాంట్ ద్వారా వన్‌టౌన్‌లోని భవానీపురం, విద్యాధరపురం, సొరంగం ప్రాంతం, 16 ఎంజిడి ప్లాంట్ ద్వారా టుటౌన్, త్రిటౌన్ పరిధిలోని మున్సిపల్ స్టేడియం, గాంధీనగర్, గవర్నర్‌పేట, మధురానగర్ తదితర ప్రాంతాలకు భారీ పైపుల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే రామలింగేశ్వర్‌నగర్లోని 10 ఎంజిడి ప్లాంట్ (మూడు బోర్ బావులు) నీటిని పంపింగ్ చేసి, దీని పరిధిలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు పంపుతున్నారు. అలాగే గంగిరెడ్డుల దిబ్బ 10 ఎంజిడి ప్లాంట్‌కు భవానీపురంలోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నుంచి నది నీటిని నేరుగా గ్రావిటీ ద్వారా తరలించి, గుణదల సంపులోకి పంపుతున్నారు. అక్కడ ఫిల్టరేషన్ చేసి గుణదల పరిసర ప్రాంతంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు పైప్‌ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈప్లాంట్ ద్వారా గుణదల, రామవరప్పాడు రింగ్ వరకు మంచినీరు సరఫరా అవుతోంది.

నగరంలో 72 ఓవర్ హెడ్ ట్యాంక్‌లు

నగరంలోని 64 డివిజన్ల పరిధిలో 72 ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నుండి పైప్‌ల ద్వారా నగర ప్రజలకు తాగునీరు సరఫరా అవుతోంది. అలాగే వీటి పరిధిలో 30 బూస్టర్లు (మోటార్లు) పని చేస్తున్నాయి. సర్కిల్-1 పరిధిలో 25 ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు (13 కొండ ప్రాంతాలకు బూస్టర్ల ద్వారా, మరో 12 దిగువన), అలాగే సర్కిల్ -2లో 21, సర్కిల్-3లో ఎనిమిది కొండ ప్రాంతాలు, గ్రౌండ్ పరిధిలో మరో 18 ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు పని చేస్తున్నాయి.

1.60 లక్షల కుళాయిలు

నగర వ్యాప్తంగా 1.60 లక్షల నీటి కుళాయిలు ఉన్నాయి. వీటి ద్వారా 13.50 లక్షల మందికి నీటి సరఫరా చేయాల్సి ఉంది. కానీ మొగల్రాజపురం, కృష్ణలంక, రామలింగేశ్వర్‌నగర్ తదితర ప్రాంతాల ప్రజలు నేటికీ కృష్ణానది నీటికి నోచుకోలేదు. హెడ్ వాటర్ వర్క్స్ నుంచి సరఫరా చేస్తున్న నీటిని సరిగా క్లోరినేషన్ చేయకపోవడం, నగరంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల క్లీనింగ్‌ను పూర్తిగా విస్మరించడం, మూడు నాలుగు దశాబ్దాల నాడు వేసిన పైపులు పూర్తిగా తుప్పుపట్టి, శిధిలా వస్థకు చేరుకోవడం, పైప్‌లైన్లు పగిలిపోయి లీకవడం, డ్రైనేజీ నీరు ఆ పైప్‌లైన్లలో కలుస్తుండడం తదితర కారణాలతో మంచినీరు కలుషితమవుతోంది. దీంతో అతిసార ప్రబలి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అనేక మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. మొగల్రాజపురంలోని 6, 7, 8 డివిజన్లు, అలాగే పాయకాపురం రాధారంగా నగర్, ప్రజాశక్తి నగర్లలో గత పదిహేను రోజుల్లో 8 మంది వరకు మృత్యువాతపడ్డారు. ఇప్పటి వరకు మొగల్రాజపురంలో ఐదుగురు, పాయకాపురంలో ముగ్గురు మరణించారు. ఈ రెండు ప్రాంతాల్లో మరో 50 మందికిపైగా వాంతులు, విరోచనాలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కానీ ప్రభుత్వం, నగరపాలక సంస్థ అధికారులు ప్రజలను తప్పుదారి పట్టించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అసలు అతిసారలేదని, మరణాలు సంభవించలేదని బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తున్నారు. అతిసార ఉందని గుర్తించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అధికారులు... అసలు ఈ వ్యాధి ప్రబలడానికి గల కారణాలను వెల్లడించడంలేదు. నీరు కలుషితం కాలేదని చెబుతున్నారే తప్ప అసలు విషయాన్ని మాత్రం దాచి పెడుతున్నారు. దీంతో నగరంలో ఏం జరుగుతోందనే భయాందోళనల్లో ప్రజలు ఉన్నారు.

Order 26 Rule 13 and
Order 20 Rule 18 CPC
NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) GUDIVADA.
IA 494/2023 F.D.P. 3/2023
in OS 165/2014

Between :

1. Thadanki Sarojini W/o Bhaskara Rao, Hindu, aged 68 years, R/o Donka Road, Bethavolu, Gudivada, Gudivada Mandal, Krishna District, Gudivada JCJC
2. Samudrala Venkateswara Rao, S/o Raghavulu, Hindu, aged about 57 years, Cultivation, R/o Donka Road, Bethavolu, Gudivada, Gudivada Mandal, Krishna District, Gudivada JCJC

.... Petitioners/ Plaintiffs

And

Muthyala Dhaniyelu (Died) & 7 others

R7 :- Samudrala Srinu S/o Yesu Padam, Hindu, aged 31 years, R/o Chinapeta, Bethavolu, Gudivada, Gudivada Mandal, Krishna District, Gudivada JCJC

.... Respondents

యీ నెంబరు దావాలో FDP 3/2023 IA 494/2023 లో 7వ రెస్పాండెంటుకు Order 26 Rule 13 CPC and Order 20 Rule 18 CPC నోటీసు నిమిత్తం ది. 27-6-2024వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు 7వ రెస్పాండెంటు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 27-6-2024

గుడివాడ

ది.30-5-2024

సిహెచ్.కుటుంబరావు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్స్ / ప్లెయింటిఫ్స్,
గుడివాడ.
సెల్ : 9492222447, 8121771111

బెట్టింగ్‌ల జోరు....

ప్రజాశక్తి - కంచికచర్ల : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సమయం దగ్గర పడుతుండటంతో బెట్టింగ్‌ల జోరు ఊపందుకుంది. ఈనెల 13న జరిగిన ఎన్నికల ఓట్లను ఇవిఎంల రూపంలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. దేశవ్యాప్తంగా శనివారంతో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఏపీలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనే దానిపై బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. పోలింగ్ ముందు కొన్నిరోజులు, పోలింగ్ ముగిసిన రెండు రోజుల వరకు అక్కడక్కడా పందెం రాయుళ్లు బెట్టింగ్‌లు కాశారు. ఆ తర్వాత కొద్దిగా స్తబ్దతగా సాగాయి. అయితే ఓట్ల లెక్కింపు సమయం దగ్గర పడుతుండటంతో గత నాలుగు రోజులుగా పందేలు ఊపందుకున్నాయి. ఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే దానిపైనే వందల కోట్లు బెట్టింగ్ లు జరుగుతున్నాయి. తెలంగాణ రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు పందెం రాయుల్ల అవతారం ఎత్తి వారి అనుచరుల ద్వారా పందేలు కాయిస్తున్నారు. వారితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పందెంలో నగదు పెడుతున్నారు.

డాక్టర్ పి.రవికుమార్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిలో 30 ఏళ్లపాటు సివిల్ సర్జన్‌గా వైద్య సేవలందించిన డాక్టర్ పి.రవికుమార్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన పిల్లల వైద్య నిపుణులుగా, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా విధులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్, ఆస్పత్రి సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ముప్పై ఏళ్లపాటు ఆస్పత్రిలో మంచి వైద్యులుగా గుర్తింపు పొంది సేవలందించారని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో గుణదల ఇఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి, సివిల్ సర్జన్, ఆర్ఎంఒ డాక్టర్ తారక ప్రసాద్, ఇఎస్ఐ పూర్వ డైరెక్టర్లు డాక్టర్ జొనాథన్, డాక్టర్ సామ్రాజ్యం, జెడి చంద్రశేఖర్, డాక్టర్ జాన్సన్, డాక్టర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న డాక్టర్ పి.రవికుమార్, డాక్టర్ తారక ప్రసాద్ తదితరులు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE COURT AT MOVVA.
O.S. NO. 159/2022

Between :

Naganaboyena @ Nagaboyena Venkata Krishna Rao ... Plaintiff

And

Kundeti Bala Subrahmaneswara Rao ..... Defendant

Defendant Address :- Kundeti Bala Subrahmaneswara Rao, S/o Nancharaiah, Hindu, Age : 43 years, R/o D.No. 5-272, LIC Colony, 3rd Line, Kanuru Village, Vijayawada Rural, NTR District.

పై నెంబరు గల దావాలో డిఫెండెంట్‌కు కోర్టుద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నందున ఇందుమూలంగా తెలియజేయటమైనది. కావున ది. 21-6-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీకు అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. లేనిపక్షంలో పరోక్షమున తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది : 21-6-2024)

ఇట్లు
శ్రీపతి బాల సుబ్రమణ్యం,
వెంకట శివ శ్రీనివాస్ పోతుల.
అడ్వకేట్స్, మొవ్వ.
సెల్ : 9121955226.

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లా కోర్టు నందు

ఇ.పి. నెం. 35/2021 ఇన్ ఓ.యస్. నెం. 77/2016

బిట్వీన్ :

తుమ్మల లక్ష్మేశ్వరరావు తండ్రి : వెంకటకృష్ణారావు, అమ్మవారితోట, నూజివీడు, కృష్ణాజిల్లా... డి.హెచ్.ఆర్.

మరియు

బొర్రా కృష్ణ, తండ్రి : రంగారావు, డోర్ నెం. 2-75, తూముల సెంటర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురు, పోరంకి గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా .... జె.డి.ఆర్.

ప్రకటన

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా జప్తు కాబడి ది. 19-6-2024వ తేదీన ఉదయం 10-30 గం.ల నుండి పై కోర్టులో బహిరంగ వేలం జరుపబడును. కావున ఆసక్తి గల పాటదారులు పై కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చునని యావన్మందికి ఇందు మూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

ఐటమ్ నెం.1 : 75.84 చ.గ.ల విస్తీర్ణం కలిగిన ఇంటి స్థలం నందు నిర్మించబడిన రెండంతస్తుల బిల్డింగ్ డోర్ నెం. 2-75, ఆర్.ఎస్.నెం. 379, పోరంకి గ్రామం, పెనమలూరు మండలం, కంకిపాడు సబ్‌రిజిస్ట్రీ, కృష్ణాజిల్లా, ఈ క్రింది హద్దులలో :

తూర్పు : రెండవ ఐటమ్ జాయింట్ దారి,
దక్షిణం : బొర్రా రంగారావుగారి ఆస్తి
పడమర : పంద్రాజు సామ్రాజ్యం గారి ఆస్తి
ఉత్తరం : బొర్రా శ్రీనివాసరావు గారి ఆస్తి.

ఐటమ్ నెం.2 : 13.61 చ.గ.ల విస్తీర్ణం గల జాయింట్ దారి 40.83 చ.గ.లలో ఐటమ్‌నెం.1కు చేరే దారిలో ఆర్.యస్.నెం. 379, పోరంకి గ్రామం, పెనమలూరు మండలం, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ, కృష్ణాజిల్లా ఈ క్రింది హద్దులలో :

తూర్పు : చనుమోలు మోహనరావుగారి ఆస్తి.
దక్షిణం: పంచాయతీరోడ్డు,
పడమర : ఐటమ్ నెం.1, బొర్రా శ్రీనివాసరావు మరియు బొర్రా రంగారావు గార్ల ఆస్తి.
ఉత్తరం : చెరువు (ట్యాంక్)

డి.హెచ్.ఆర్. విలువ : రూ.10,00,000/-లు
అమీనా విలువ : రూ.40,00,000/-లు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

విజయవాడ.

ది. 31-5-2024 **యలమంచిలి రామకృష్ణ,**
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది.

ఖరీఫ్‌కు గడ్డు కాలమే..!

• ఎక్కడ పనులు అక్కడే • మరమ్మతులకు నోచని కాలువలు

ప్రజాశక్తి-పెడన: అధికారుల నిర్లక్ష్యమొ,పాలకుల అలసత్వం తెలియదు కానీ ఏడాది కూడా ఖరీఫ్(సార్వ) పంట రైతులకు నిరాశ మిగులుస్తోందన్న ఆందోళన చెందుతున్నారు. కాలవలు, ఛానళ్లు, కెనాల్ వంటివి మరమ్మతులు చేయకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అధికారుల ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వేలాది మంది రైతులు 90 వేల హెక్టార్లలో వరి పంట అగమ్య గోచరంగా మారనుంది. నియోజకవర్గంలోని గూడూరు పెడన బంటుమిల్లి కత్తివెన్ను మండలాలతో పాటు మచిలీపట్నం బందరు మండలం కూడా ఈ కెనాల్, ఛానల్ పైనే ఆధారపడి ఉంది. కవతరం కెనాల్ ను అలాగే రామరాజుపాలెం ఛానల్ నుంచి ఆయా మండలాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించాల్సి ఉంది. కల్వర్టులు, సైడ్ వాల్స్ అలాగే పూడిక, తూడు, గుర్రపుడెక్క తొలగించేందుకు గతేడాది రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర కోట్లు వెచ్చించింది. అయితే వీటికి బీసీ లింకు ద్వారా టెండర్లు పిలిచారు. సమయం తక్కువ ఉండడంతో రెండు కోట్ల 20 లక్షలు నిధులతో మరమ్మతులు చేశారు. సమయం లేకపోవడంతో డ్రైనేజీల్లోని పూడికలు, పంటబోతులు మరమ్మత్తులు చేయలేదు. ఫలితంగా గతేడాది డిసెంబర్ మొదటి వారంలో మించింగ్ తుఫాను కారణంగా వందలాది హెక్టార్ల వరి పంట పూర్తిగా మునిగిపోయింది. అయితే ఈ ఏడాది ఛానల్, కెనాల్ ఎన్నికల కోడ్ ఉండడంతో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో సాగునీటి పారుదల శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గతేడాది అంతంత మాత్రానంగానే మరమ్మతులు చేసినప్పటికీ వరి పంట పూర్తిగా నష్టపోయామని ఏడాది అసలు నిధులు విడుదల చేయకపోవడంతో వ్యవసాయం చేయాలా లేదా అన్న సందిగ్ధంలో రైతన్నలు ఉన్నారు.

నష్టపోవాల్సిందేనా..!

మూడు ఏళ్ల క్రితం కౌతవరం కెనాల్ మండల బంటుమిల్లి మండలం కంచడం గ్రామం వద్ద గండి పడింది. దాదాపు 350 ఎకరాలకు పైగా పంట పూర్తిగా పాడైపోయింది. అంతేకాకుండా ఇటీవల కురిసిన వర్షాలకు గతేడాది ఖరీఫ్ పంట చేతికందే దశలో మండల పరిధిలోని పెనుమల్లి నుండి లచ్చబండ డ్రైనేజీలోకి వెళ్లే మురుగు కాలువ జమ్ము, తూడులతో నిండిపోయింది. ఫలితంగా 6%శీ% ఎకరాలకు పైగా వరి పనులు పూర్తిగా నీట మునిగాయి. మళ్లీ ఈ ఏడాది కూడా ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై కౌతరం కెనాల్ డీఈ చలమలసిట్టి కిషోర్, రామరాజుపాలెం ఛానల్ డి ఈ మురళిని వివరణ కోరగా ఎన్నికల కోడ్ ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించలేదని చెప్పారు. నీటిపారుదల శాఖ నుంచి ఆయా ఛానల్లకు చేయవలసిన మరమ్మత్తులు కావాల్సిన నిధులు గురించి నివేదిక పంపించామన్నారు.

ప్రభుత్వానిదే బాధ్యత : నాగేశ్వరరావు

ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకుని దేశానికి వెన్నెముకైనా రైతులకు అకాల వర్షాలు కారణంగా నష్టం జరిగితే ప్రభుత్వానిదే బాధ్యతని జిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు హెచ్చరించారు. గత వారం రోజులుగా నియోజవర్గంలోని పలు గ్రామాల్లో పంట కాలువలను, డ్రైనేజీలను సందర్శిస్తున్నామని చెప్పారు. మరో మారు రైతులకు నష్టం జరిగితే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యాన్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

పెనమలూరు: వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలని పది రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా శుక్రవారం కార్మికులందరూ నూటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్ల మీద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల ఉపాధ్యక్షులు మస్తాన్‌వలి మాట్లాడుతూ నేటి వరకు కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్లతో చెత్త వ్యానులను బయటికి తీసుకురావడానికి ప్రయత్నించగా వ్యాన్ డ్రైవర్లు అడ్డుకున్నారని అన్నారు. అధికారులు వెంటనే స్పందిచి వ్యాన్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు గుంజ నరసయ్య, నేరెళ్ల, ఎ.నజీర్, వి.సురేష్, నవీన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో పెరిగిన యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి శుక్రవారం సంద ర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శ నార్థం యాత్రికుల రద్దీ పెరిగింది. విశేషంగా విచ్చేసిన భక్తుల రద్దీ, వేసవి దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. నిత్య ఆర్జిత సేవల్లో పాల్గొని, అమ్మవారిని స్వామిని దర్శించుకున్నారు.

హీరో కృష్ణ జయంతి వేడుకలు

విజయవాడ: సినీనటులు కృష్ణ 81వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని ఛాంబర్ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ చేశారు. తొలుత కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ ఫ్యాన్స్ యూత్ వింగ్‌కు సంబంధించిన సాకేత్‌కు స్మారక పురస్కారం అందజేశారు. సాకేత్ మాట్లాడుతూ కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఛాంబర్ సెక్రెటరీ జె.వి.మోహన్ గౌడ్ మాట్లాడుతూ చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృష్ణ ఎంతో కృషి చేశారన్నారు. సినిమాకు సంబంధించి ఏ కొత్త టెక్నాలజీ వచ్చినా పద్మాలయ ప్రొడక్షన్స్ ద్వారా దాన్ని తెలుగు ప్రజలకు అందించిన ఘనత కృష్ణదని అన్నారు. నేటి తరం వారు కృష్ణను ఆదర్శంగా తీసుకొని సంవత్సరానికి కనీసం రెండు సినిమాలైనా చేయాలని, అప్పుడే పతనావస్థకు చేరువలో ఉన్న పరిశ్రమ బతికే అవకాశముందని అన్నారు. ఛాంబర్ సభ్యులు కొల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఛాంబర్ తరుపున కష్ణ గారి పేరుమీద ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ వ్యవస్థాపక కోశాధికారి పాలెపు రామారావు, కృష్ణ ఫ్యాన్స్ చంటి, జాయింట్ సెక్రటరీ పులి రమణారెడ్డి, గోగినేని ధనశేఖర్, ఉజ్జనేని వంశీ పాల్గొన్నారు.

పదవికి వన్నె తెచ్చిన జస్టిస్ శేషసాయి

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా కృష్ణాజిల్లా పోలియో జడ్జిగా పనిచేస్తున్న జస్టిస్ ఏవి శేషసాయి నాయ్యవ్యవస్థకు అందించిన సేవలు ఆదర్శప్రాయం అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. జస్టిస్ శేషాసాయి శుక్రవారం హైకోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ జస్టిస్ శేష సాయి హైకోర్టు జడ్జిగా పదవి బాధ్యత నిర్వహించు చూ కష్ణాజిల్లా పోర్టిపోలియో జడ్జి గా జిల్లాలో న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత అందుబాటులో తీసుకురావడం కోసం ఎంతగానో కషి చేశారన్నారు .జస్టిస్ శేషా సాయి తన పదవీకాలంలో 23,000 కేసులను పరిష్కరించి ఆదర్శంగా నిలిచారన్నారు.జస్టిస్ శేషాసాయి హైకోర్టు జడ్జితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ఖైదీల హక్కులను తెలియపరిచే విధంగా రాజమండ్రి విశాఖపట్నం జైళ్ల లో కార్యక్రమాల్లో శిక్షణ తరగతులు నిర్వహించి ఖైదీల యొక్క హక్కులుపరిరక్షించారన్నారు. యువ న్యాయవాదులకు నిర్వహించిన అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు .జస్టిస్ సాయి పలు సివిల్ క్రిమినల్ కేసుల్లో ఇచ్చిన తీర్పులు సుప్రీంకోర్టు కూడా నిర్ధారించిన తీర్పులు ఉన్నాయన్నారు .11 సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా 25 సంవత్సరాలు న్యాయవాదిగా న్యాయ వ్యవస్థలో సేవలు అందించిన జస్టిస్ శేష సాయి నేటి యువ న్యాయమూర్తులకు ఆదర్శప్రాయం అన్నారు.ఇటీవల కష్ణా జిల్లా లో న్యాయమూర్తులకు మచిలీపట్నంలో సెమినార్లు ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసి కేసులు పరిష్కారం చేయాలని సూచించిన విషయం కేసులు కేసులు పరిష్కారం కావడానికి దోహద పడిందన్నారు. మచిలీపట్నంలో నూతన న్యాయస్థానాలు ఏర్పాట్లు ఆవశ్యకత ఉందన్న విషయాన్ని మచిలీపట్నం బార్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి హైకోర్టు దష్టికి రావడం జరిగింది అని బాలాజీ అన్నారు.న్యాయ వ్యవస్థలో అపార అనుభవం కలిగిన శేష సాయిని హైకోర్టు ఇతర పోస్టుల ద్వారా సేవలు కి వియోగించుకోవాలని బాలాజీ కోరారు.

విశాఖ బ్యాంకుకు దేశంలో 14వ స్థానం

వార్షిక సమావేశంలో డైరెక్టర్ జెవిఎస్ మూర్తి

ప్రజాశక్తి-గన్నవరం: దేశంలోని సహకార బ్యాంకు ల్లో విశాఖ బ్యాంక్ 14వ స్థానం లో ఉందని విశాఖ బ్యాంక్ డైరెక్టర్ జె వి సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం గన్నవరం కొత్తపేట రోటరీ క్లబ్ కల్యాణ మంటపంలో విశాఖ బ్యాంక్ సభ్యుల వార్షిక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా డైరెక్టర్ జె వి సత్యనారాయణ మూర్తి పాల్గొని మాట్లాడుతూ. సహకార జీవన విధానం అంటే ఒక్కరి కోసం అందరం ,అందరికోసం ప్రతి ఒక్కరు అన్నారు. మా బ్యాంక్ అభివద్ధి కి, విస్తరణకు, ప్రతిష్టకు సేవలు అందించిన్న ఖాతాదారులకులకి అభినందిస్తున్నామని అన్నారు. మార్చి 31వ తేదీకు విశాఖ బ్యాంక్ ఖాతాదారులు లక్షకు చేర్చాలని అన్నారు. దేశంలో ఏ సహకరబ్యాంకు అమలు చేయని సంక్షేమ పథకాలు విశాఖ బ్యాంక్ అమలు చేస్తుందని అన్నారు.విశాఖ బ్యాంకు వివిధ ఋణాలతో పాటు బీమా వైద్య ఖర్చులు, వ్యక్తిగత ప్రమాద రక్షణ పథకాలు అమలుచేస్తుందన్నారు. ఖాతాదారులులకు సేవలు అందించాలని ఆదివారంకుడా బ్యాంకు పని చేస్తుందన్నారు. పాలకుల విధానాల వల్ల ధనికులు మరింత ధనికులు ఎదుగుతున్నారని అన్నారు. దేశ సంపద ఆదాని, అంబాని

మాట్లాడుతున్న మూర్తి

చేతులలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గన్నవారం బ్యాంక్ ఇంచార్జి డైరెక్టర్ల పొట్లూరి రమణారావు. చిన్నం కొటేశ్వరవు, బ్రాంచి మేనేజర్ సిహెచ్ రామశాస్త్రీ, విశ్రాంత అధ్యాపకులు జి వెంకట్రావు, జి కోటేశ్వరరావు, ఖాతాదారులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి, ఆలయం లో ప్రతిరోజూ జరిగే నిత్యాన్న దానం పథకానికి వెంకట్ నగర్, కాకినాడకు చెందిన ఎస్.గుల్షన్ రూ.లక్ష చెక్కు రూపంలో విరాళంగా శుక్రవారం ఆలయ ఈవో ని కలిసి అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఎన్‌టిపిఎస్ 3వ యూనిట్‌కు వంద రోజులు పూర్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం 3వ యూనిట్ నిరంత రాయంగా విద్యుత్పత్తి చేసి విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ద్వితీయ దశ జనరల్ డివిజన్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుక యూనిట్ కంట్రోల్ బోర్డు హాలులో నిర్వహించారు. ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నిరంతరాయంగా విద్యుత్పత్తిని సాధించిన ఇంజనీర్లు, ఉద్యోగ, కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరం కష్టపడి భవిష్యత్తులో అత్యధిక విద్యుత్పాదన చేసి యాజమాన్యానికి, సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఉద్యోగులందరినీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ దశ సూపరింటెండింగ్ ఇంజనీర్, తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఈ విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ వెంకటరావు, ఈఈ (జనరల్) కె.శ్రీనివాసరెడ్డి, డివైఈఈ (జనరల్ డి.కిరణ్, ద్వితీయ దశ టర్బైన్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ కొత్తపల్లి వెంకటరమణ, ఇతర విభాగాధిపతులు, ఇంజనీర్లు మహిళా ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రవేశ పరీక్షల్లో డాక్టర్ కన్నెగంటి వినీత ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, ఎయిమ్స్-ఢిల్లీ డాక్టర్ ఆఫ్ మెడిసిన్ సూపర్ స్పెషాలిటీ వైద్య కోర్సులు జూలై-2024లో ప్రవేశం కొరకు ఏప్రిల్‌లో నిర్వహించిన ఐఎన్ఐ, ఎస్ఎస్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో 'డి.ఎం.ఇన్ క్లినికల్ ఇమ్యునాలజీ , రుమటాలజీ' విభాగంలో డాక్టర్ కన్నెగంటి వినీత జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది. గుంటూరుకి చెందిన డాక్టర్ కన్నెగంటి వినీత ఎం.బి.బి.ఎస్. ఎయిమ్స్-భువనేశ్వర్ లోనూ, చండీఘర్ లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ రీసెర్చ్ లో ఎండి జనరల్ మెడిసిన్ పీజీ ని పూర్తి చేశారు. పూర్వ కృష్ణా జిల్లా కలెక్టర్ ఏ. ఎమ్ డి. ఇంతియాజ్ గారితో పాటు ప్రముఖ వైద్యులు డా. ఆళ్ళ గోపాలకష్ణ గోఖలే, డా. ఇండ్ల రామసుబ్బా రెడ్డి, డా. చలసాని లలిత కుమారి, రోటరీ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ మోహన్ ప్రసాద్, డాక్టర్ మోపర్తి శ్రీనివాస్, డా. ముక్కామల అప్పారావు, డా. కోనేరు వంశీపణి, డా. నాదెళ్ల ప్రసాద్ తదితరులు అభినందించారు.

వ్యవసాయ డిప్లొమో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ డిప్లమో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా 10వ తరగతి, తత్సమాన పరీక్ష పాసైన విద్యార్థులు జూన్ 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని గరికపాడు వ్యవసాయ

మురుగు కాల్వలో తాగునీటి పైపులు

కనెక్షన్ తొలగించాలని డిమాండ్ చేస్తున్న రోటరీ నగర్ వాసులు

ప్రజాశక్తి - భవానీపురం :

పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్ రోటరీ నగర్ ప్రాంతంలో మురుగు కాలువలో మంచినీటి పైపులైను కనెక్షన్స్ ఉండటంతో మంచినీరు కలుషిత మవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మా ప్రాంతంలో మించి నీటి సరఫరా వ్యక్తి గత పైపులు, ప్రధాన పైపులు లీకేజీ అవుతూ నీరు వథాగా పోతున్నాయని అంటున్నారు. వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు మురికి కాలువ (డ్రైనేజీ)లలో కలవటంతో మంచి నీరు కలుషిత మవుతున్నాయి. దీని వల్ల కలరా, అంటూ వ్యాధులు ప్రబలుతాయని స్థానిక ప్రజలు భయపడుతున్నారు. నగరంలో పైపులైన్ ద్వారా మురుగు నీరు రావటంతో ప్రజలు చనిపోవటం బాధాకరమన్నారు. కావున మా ప్రాంతంలో మురికి కాలువ (డ్రైనేజీ)లలో ఉన్న పైప్లైన్‌లను తొలగించాలని విఎంసి అధికారులను డిమాండ్ చేశారు. సమస్య వీలైనంత త్వరగా పరిష్కరించాలని రోటరీనగర్ ప్రజలు కోరుతున్నారు.

డ్రైయినేజీలో ఉన్న తాగునీటి పైపుల కనెక్షన్లు

యూనియన్ బ్యాంకు మెగా రిటైల్ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో పోరంకిలోని ద్వారకా రెసిడెన్సీలో 'మెగా రిటైల్ ఎక్స్‌పో - 2024 ' శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ ఎక్స్‌పోను విజయవాడ జోన్ జోనల్ హెడ్ కె.భాస్కరరావు, రీజనల్‌హెడ్ కె.వెంకటరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈమెగా రిటైల్ ఎక్స్ పో నందు లోకల్ బిల్డర్స్, కార్ డీలర్స్, ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్, పాల్గొన్నారని తెలిపారు. యూనియన్ బ్యాంకు అభివృద్ధికి సహాయం చేసిన బిల్డర్స్, డీలర్స్, ముఖ్య ఖాతాదారులకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎక్స్‌పోలో గృహ రుణాలు. వాహన రుణాలు అతి తక్కువ వడ్డీతో అతి త్వరగా మంజూరు చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎక్స్‌పో కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఖాతాదారులు

ఉత్తమ ఫలితాలతో దూసుకెళుతున్న 'కాకతీయ అపోలో'

ప్రజాశక్తి - నందిగామ : ఉత్తమ ఫలితాల సాధించటంలో కాకతీయ అపోలో విద్యా సంస్థలు దూసుకుపోతున్నాయని స్కూల్ చైర్మన్ కాపా రవీంద్రనాథ్, కార్తికేయ, స్ఫూర్తి ,హెడ్ మాస్టర్ రాఘవులు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని కామ స్వప్నము 590 మార్కులతో నందిగామ నియోజకవర్గం లో ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. సంద్రం శరణ్య లక్ష్మీ 588,కోమటి హర్షిత్ 586, కొంగర జానకీ రామ్ మరియు నాగండ్ల పూజిత 583 మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాల లో 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 12 మంది వున్నారని పేర్కొన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 102 మంది, పరీక్ష కు హాజరైన వారు 147మంది, ఉత్తీర్ణత సాదించిన వారు 146మంది , 99.3 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని వివరించారు. ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఇద్దరు 500కు మార్కులకుపైగా సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయిలను, సహకరించిన తల్లిదండ్రుల ను స్కూల్ మేనేజిమెంట్ వారు అభినందించారు. తమ పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఐఐటి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఉత్తీర్ణులైన విద్యార్థులు

స్కూల్ భవనం

సిబిఎస్ఇ ఎసి క్యాంపస్‌కు మంచి స్పందన

కాకతీయ అపోలో విద్యా సంస్థలు ఆధ్వర్యంలో సిబిఎస్ఇ స్కూల్ ఎసి క్యాంపస్‌కు మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం 3.1/2 యకరాలలో ఆధునిక వసతులతో ఏర్పాటు చేశామని స్కూల్ చైర్మన్ కాపా రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ పేర్కొన్నారు. తమ విద్యా సంస్థలలో కేరళ, ఒరిస్సా, గుజరాత్, వెస్ట్ బెంగాల్, తదితర రాష్ట్రాల నుండి ట్రైనింగ్ టీచర్స్ ను తీసుకుని విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత సంవత్సరాలలో నందిగామ ప్రాంతం నుండి కొంతమంది తల్లిదండ్రులు సిబిస్ఇ విద్య కొరకు వారి పిల్లలను విజయవాడ, గుడివాడ, ఉయ్యూరు, గుంటూరు మొదలగు ప్రాంతాలకు వెళ్లకుండానే మన నందిగామ లోనే అందరికీ అందుబాటు ఫీజు లతో సిబిస్ఇ విద్యాసంస్థ ను స్థాపించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పాఠశాలను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రతి రూమ్‌లో ఎసి ఏర్పాటు చేసి డిజిటల్ ఎడ్యుకేషన్ తాము అందిస్తున్నామని వివరించారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామని, విద్యార్థులకు గేమ్స్, స్పోర్ట్స్ తో పాటు రోబోటిక్ మ్యూజిక్, కరాటే, స్కేటింగ్, యోగా మొదలైనవి అందిస్తున్నామని వివరించారు. పిల్లలలో క్రియేటివ్ థింకింగ్ డెవలప్ చేస్తున్నామని, డిజిటల్ లైబ్రరీ, కాంపోజిటివ్ సైన్స్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకెళ్ళుతున్నామని తెలిపారు. మన పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు స్టేట్ లెవెల్ ఇన్ స్పైర్ అవార్డు కాంపిటేషన్లకు సెలక్ట్ అయ్యారని వివరించారు.

బైక్ నెంబర్ ప్లేట్‌పై ఎంఎల్ఎ తాలూకా అని రాసిన దృశ్యం

నెంబర్ ప్లేట్‌పై 'తాలూకా' ట్రెండ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన తాలూకా ట్రెండ్ ఇబ్రహీంపట్నాన్ని తాకింది. పశ్చిమ ఇబ్రహీంపట్నంకు చెందిన టిడిపి ముస్లిం కార్యకర్త టిడిపి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మీద అభిమానంతో బండి వెనకాల మైలవరం ఎమ్మెల్యే తాలూకా అని రాయించి తిరగటం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పిఠాపురంలో మొదలైన తాలూకా ట్రెండ్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ హాట్‌గా వినిపిస్తుంది. ఎక్కడ చూసినా స్థానిక ఎమ్మెల్యే తాలూకా, నాయకుడి తాలూకా అని ఒక నూతన ట్రెండును సృష్టించారు. ఈ నయా ట్రెండ్ సెట్టర్ పెరిగిపోయి ఏ విధమైన పరిణామాలు చోటు చేసుకుంటాయో అంటూ చర్చించుకుంటున్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అల్లర్లకు పాల్పడొద్దు

ప్రజాశక్తి - తిరువూరు :కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అల్లర్లకు గొడవలకు పాల్పడవద్దని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అబ్దుల్ నబీ తెలిపారు. తిరువూరు పోలీస్ స్టేషన్లో ఆయన శుక్రవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఫలితాలు వచ్చిన రోజున బాణాసంచాలు పేల్చినా, ఊరేగిపులు నిర్వహించినా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

వేసవి సెలవులు పొడిగించండి

ప్రజాశక్తి - భవానీ పురం : ఈ ఏడాది వేసవిలో రాను రాను పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని కళాశాలలకు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల వేసవి సెలవులు పొడిగించాలని రాష్ట్రంలో జిల్లా కలెక్టర్‌లకు నేటి గాంధీ,గాంధిదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ శుక్రవారం ఓ ప్రకటనతో విజ్ఞప్తి చేశారు. ఓ పక్కన విజయవాడలో కలుషిత తాగునీరు ప్రజలు ప్రాణాలు తీస్తున్నాయని, మరోవైపు సూర్య భగవానుడు తీవ్ర ఉగ్రరూపం దాల్చిన చందంగా ఎండలు భగ భగ మండుతున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో స్కూళ్లు, కాలేజీలు పునప్రారంభం జరిగితే ఏ స్థాయి విద్యార్థులైనా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

విద్యా కుసుమాలతో విరాజిల్లుతున్న జివి అకాడమీ

ప్రజాశక్తి- కోడూరు

2018వ సంవత్సరంలో ప్రారంభమైన జివి అకాడమీ విద్యాసంస్థల ప్రస్థానం ప్రస్తుతం రాష్ట్రంలో తొమ్మిది బ్రాంచీలతో విరాజిల్లుతుంది. సామాన్య ప్రజలకు కార్పొరేట్ తరహా విద్యనందించాలనే లక్ష్యంతో విద్యా రంగంలోకి 2018లో అడుగుపెట్టిన సాఫ్ట్‌వేర్ దిగ్గజం జివి అకాడమీ సంస్థల చైర్మన్ వెంపటి గోపీచంద్ మొదట తాను పుట్టిన ప్రాంతమైన కోడూరు మండలంలో విద్యాసంస్థను స్థాపించి కొత్త తరహా విద్యకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ, సెల్ఫ్ అసిస్మెంట్, స్టేజి ఫియర్ పోవడానికి స్పీక్ వెల్ పేరుతో స్పీక్ లెవెల్ పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మొబైల్ యాప్ ద్వారా తమ పిల్లల అటెండెన్స్, సిలబస్ స్టేట్మెంట్, వీక్లీ టెస్ట్ ఎగ్జామ్ రిజల్ట్ వంటివి ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సౌలభ్యం కల్పించారు. ప్రతిరోజు ఉదయాన్నే విద్యార్థి స్కూలుకు హాజరవ్వగానే తల్లిదండ్రుల మొబైల్‌కు ఎస్ఎంఎస్ రూపంలో అటెండెన్స్ వెళుతుంది. ప్రతిరోజు వన్ అవర్ చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు ఆడించడం ద్వారా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ఆనందాన్ని కల్పిస్తున్నారు. కోడూరులోని జివి అకాడమీ స్కూల్లో గత సంవత్సరం కబడ్డీ పోటీలలో మండల స్థాయిలో జట్టు ఎంపికై జిల్లా స్థాయికి చేరుకుంది. 2019-20వ సంవత్సరంలో నాగాయలంక మండలంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో జివి అకాడమీ ఓవరాల్ ఛాంపియన్ సాధించింది. స్కూల్ ఆవరణలో విద్యార్థుల కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళుతున్న విద్యాసంస్థ జివి అకాడమీ. విద్యార్థుల్లో మతసామరస్యాన్ని పెంపొందించడానికి వినాయక చవితి, దసరా, దీపావళి, క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి, ఉగాది వంటి పండుగలను నిర్వహిస్తూ వాటి విశిష్టత గురించి విద్యార్థులకు వివరిస్తున్నారు. 2018లో కోడూరులో ఒక బ్రాంచ్‌తో ప్రారంభమైన జివి అకాడమీ విద్యాసంస్థ ప్రస్తుతం ఎడ్లపాడు, తాడేపల్లిగూడెం, ఊటుకూరు, గంపలగూడెం, మధిర, ఎర్రుపాలెం, పామర్రు, లోపుడి ఇలా తొమ్మిది బ్రాంచీలతో సామాన్య విద్యార్థులకు కార్పొరేట్ తరహా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు సంస్థ చైర్మన్ వెంపటి గోపీచంద్ తెలిపారు.

కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఎన్నికల ఫలితాలు వెలబడనున్న సందర్భంలో కార్యకర్తలు సమయమనంతో వ్యవహరించాలని మాజీ ఉపసభాపతి అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఆయన తన నివాసం వద్ద మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా పోలీసు వారికి సహకరించాలని నియోజకవర్గంలో ప్రశాంతతను కాపాడటం మన ధర్మమని ఎవరైనా రెచ్చగొట్టిన సమయంతో వ్యవహరించాలని కోరారు. కక్షలు కార్పణ్యాలకు అతీతంగా శాంతి సామరస్యాలతో ప్రజలంతా కలిసిమెలిసి జీవించేలా చేయడమే మన లక్ష్యమని తెలిపారు. ఎందుకు జనసేన టిడిపి బిజెపి కూటమి కార్యకర్తలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వ్యవహరించాలని బుద్ధ ప్రసాద్ కోరారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

నాగాయలంక గ్రామంలో 6, 7, 8 వార్డులలో గృహ విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలకు వినియోగదారుల సంఘం తరపున వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతాలలో ఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని దాన్ని తక్షణమే పరిష్కరించాలని దివి వినియోగదారుల పరిరక్షణ మండలి అధ్యక్షుడు లకనం నాగాంజనేయులు నాగాయలంక టు ఎంపిటిసి లంకె శ్రీనివాస్ ప్రసాద్ ఏఈకి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. విద్యుత్ సమస్యతో వేసవి తీవ్రత కావడంతో వృద్ధులు పిల్లలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు కర్రే కృష్ణమూర్తి, నాగిడి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

సర్దుబాటు ఛార్జీల భారం మోపితే ఆందోళన తప్పదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజలపై విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం మోపితే ఆందోళన తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హెచ్చరించారు. శుక్రవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని కస్తూరిబాయిపేట, గిరిపురం, సీతారాంపురం, అరండల్ పేట, గుణదల, కాలువ కట్టలు తదితర ప్రాంతాల్లో సిపిఎం నేతలతో కలిసి ఆయన పర్యటించారు. ఎన్నికల్లో ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా కార్మిక పురంలోని గవర్నర్‌పేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బాబూరావు మాట్లాడుతూ పది వేల కోట్ల రూపాయల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం మోపే ప్రతిపాదనలను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించాలన్నారు. ఇప్పటికే వేలాది కోట్ల రూపాయల విద్యుత్ భారాలను దొడ్డిదారిన వైసిపి ప్రభుత్వం మోపిందన్నారు. విద్యుత్ రంగాన్ని బడా కంపెనీలకు కట్టబెడుతూ నెలనెలా సర్దుబాటు ఛార్జీల భారాన్ని మోపే విధానాలు మోడీ ప్రభుత్వం అవలంభిస్తోందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వేలాది కోట్ల రూపాయలు పలు రూపాలలో విద్యుత్ భారాలు మోపిన రాష్ట్ర ప్రభుత్వం మరో 10 వేల కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీలను వడ్డించే ప్రతిపాదనలు విద్యుత్ నియంత్రణ మండలికి పంపడం శోచనీయమన్నారు. 2023 -24 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతినెల 40 పైసలు చొప్పున యూనిట్ కు సర్దుబాటు చార్జీలు వసూలు చేశాయన్నారు. 2014 నుండి వినియోగించిన విద్యుత్ పై మూడు రూపాలలో సర్దుబాటు చార్జీలు పేరుతో వేలాది కోట్ల రూపాయల భారం వేశారన్నారు. అవినీతి, అసమర్థత, దుబారా ఖర్చులు పెంచి వాటిని సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ పేరుతో ప్రజలపై మోపడం దారుణమన్నారు. పెంపు ప్రతిపాదనల వలన ప్రతి యూనిట్ కు అదనంగా రూ.2.40 పై భారం పడనుందన్నారు. అదనంగా అయిన ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతూ కేంద్రం ఆదేశాలకు లొంగిపోయి ప్రజలపై భారాలకు మోపుతోందన్నారు. మళ్లీ పది వేల కోట్ల రూపాయల భారం మోపితే ప్రతిఘటన తప్పదన్నారు. సిపిఎం ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణరావు, వై.సుబ్బారావు, లక్ష్మణ, గురుమూర్తి, బెన్జీ, షకీలా, గోవిందు, కోరట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

కెయు డిగ్రీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయం డిగ్రీ నాల్గో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి శుక్రవారం విడుదల చేశారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల లో 5,622 రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 2,641 మంది ఉత్తీర్ణులు కావడంతో 46.97 ఉత్తీర్ణత శాతం నమోదు అయ్యింది. అలాగే 7,354 మంది సప్లమెంటరీ విద్యార్థులు పరీక్షలు రాయగా 46.11 శాతం మంది ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ సందర్భముగా ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయం ఇవ్వనివిధంగా కృష్ణా విశ్వవిద్యాలయం రికార్డు సమయంలో ఫలితాలను విడుదల చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో శాంతి భద్రతలకు, ప్రజాశాంతికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి హెచ్చరించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లావ్యాప్తంగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన10 మంది వ్యక్తులపై లక్ష రూపాయలు ,50 వేల రూపాయలు చొప్పున సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు జరిమానా విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల్లో ప్రజా శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో నేరాలకు పాలు పడిన వారు, శారీరక/భౌతికంగా దాడి చేసిన వారిని,నేర చరిత్ర కల్గిన వారిని మరియు సమస్యలు సృష్టించే వారిని గుర్తించి వారిపై క్రమశిక్షణ కొరకై స్థానిక మండల తహసీల్దార్లు ముందు ఉంచగా 6 నెలలపాటు మంచి ప్రవర్తన కొరకై లక్ష యాభైవేల రూపాయల పూచికత్తు బాండ్లతో బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.అయినప్పటికీ వారి యొక్క ప్రవర్తన మారకపోగా మరల అదే తరహా నేరాలు చేసి క్రిమినల్ కేసులలో పాల్గొనడంతో వారిని ఎస్పీ ఆదేశాల మేరకు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను సంబంధిత వ్యక్తులను వారి యొక్క స్థానిక ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ లు ముందు ప్రవేశపెట్టగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ యొక్క ఉత్తర్వులు మేరకు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లు నేరం చేసిన వారిపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన వారికి లక్ష, 50 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు.ఎవరైనా వ్యక్తులు పోలీస్ స్టేషన్ పరిధిలో మంచి ప్రవర్తన కొరకై బైండ్ ఓవర్ అయ్యి తిరిగి మరల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే, అల్లర్లు సృష్టిస్తే, గొడవలకు దిగి బైండోవర్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ఈసెట్లో శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంఓ ప్రవేశానికి నిర్వహించిన ఈసెట్ -2024 పరీక్షలో కలవపాముల శ్రీజ్యోతి పాలి టెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ నుంచి 40 ర్యాంకులు, కంప్యూటర్ విభాగంలో 57, మెకానికల్ 30, ఎ లక్ట్రానిక్స్ 50, ఎలక్ట్రికల్ 20, సివిల్ విభాగంలో 17 ర్యాంకులు సాధించారు. కళాశాల తరపున కరస్పాండెంట్ ఎస్.వి. రమణ, ప్రిన్సిపాల్ డి.వి. సుబ్బారావు, అన్నివిభాగాల శాఖాధి పతులు అభినందించారు.

ఫ్లోరైడ్ రహిత మంచినీరే లక్ష్యం

ప్రజాశక్తి - గంపలగూడెం: గ్రామంలో ప్రజలకు ఫ్లోరైడ్ రహిత నీటి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఈవో జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా రెండు రోజులుగా తమ కార్యాలయ సిబ్బంది మధు నూతన యంత్రాలతో నీటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఉన్న మూడు వాటర్ ట్యాంకులను ఇప్పటికే శుద్ధి చేసినట్లు వివరించారు. అనంతరం బోరుబావులు, బావులు, ఉంటే అందులో ఉన్న నీటిని తీసుకొని పరీక్షణాలికల ద్వారా కెమికల్స్ ను ఉపయోగించి పరిశీలించి, నీటిలో ఉన్న వ్యత్యాసాలను గమనించడం జరుగుతుందన్నారు. ఫ్లోరైడ్, క్లోరైడ్, ఆల్ క్వాలిటీ,టోటల్ హ్యాండ్ నెస్, ఇనుము, నైట్రేట్, పీహెచ్, తదితర పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రామం వ్యాప్తంగా ఉన్న నీటి పరీక్షల్లో వ్యత్యాసాలు లేవని, తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. ఈ నీటి పరీక్షల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ముత్యాల గోపాల్, కృష్ణ గద్దల నాగేశ్వరరావు పాల్గొన్నట్లు వివరించారు. గ్రామంలో తాగునీటి విషయంలో ఎటువంటి లోపాలు లేవని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

ఫ్లోరైడ్ పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

వివరాల పత్రాన్ని అందజేస్తున్న సహకార సంఘ సభ్యులు

వంద శాతం రుణాలు రికవరీ

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని గొల్లపూడి ప్రాథమిక సహకార కేంద్రం పరిధిలో రుణాల రికవరీ 100శాతం చేసినట్లు ఆ సంఘ కార్యదర్శి బి.శ్రీనివాసరావు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, 15 కోట్ల స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందజేసినట్లు చెప్పారు. తిరిగి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 100 శాతం రికవరీ చేసి, గంపలగూడెం బ్రాంచ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావుకు సంబంధిత వివరాలతో కూడిన పత్రాన్ని అందజేశామన్నారు. పిఎసిఎస్ చైర్మన్ పోట్రు శశాంక్ సహకారంతో జరిగిన ఈ రికవరీ విషయమై మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు ప్రశంసించారు.

సీడ్స్ షాపుల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం లోని పలు విత్తనముల షాపు లను మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఖరీఫ్ రాబో తున్న తరుణంలో సాగుకు కావలసిన విత్తనములైన ప్రత్తి, వరి అపరాలు, కూరగాయల విత్తనాలు పరిశీలించి, కొనుగోలు చేసిన విత్తనాల కంపెనీల నిర్దేశించబడిన అధికార పత్రాలను, బిల్లులను తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ అనుమతి లేని కంపెనీ విత్తనాలను కొనుగోలు చేయకూడదని, అటువంటి నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలుకు బిల్లు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు అమ్మకాల వివరాలు ఆఫీసుకు సమర్పించాలని ఆదేశించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లు, విత్తనముల ప్యాకెట్ దాచి ఉంచాలని అన్నారు. తదుపరి ప్రతి విత్తనాలను నాణ్యత పరీక్ష నిమిత్తం నమూనా తీసి విత్తన పరీక్ష కేంద్రానికి పంపించినట్లు ఎ.ఒ.రాజ్యలక్ష్మీ తెలిపారు.

స్టాక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ధూమపాన వ్యతిరేక కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో ధూమపాన వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంభవి స్తున్న మరణాల్లో పొగ తాగే వారే ప్రథమస్థానంలో ఉన్నార న్నారు. ప్రపంచంలో ప్రతి ఐదుగురిలో ఒకరు పొగ తాగుతు న్నారన్నారు. పొగ తాగడం వల్ల 20, 25 సంవత్సరాలు ఆయుర్దాయం తగ్గుతుందన్నారు. ఊపిరితిత్తులపై ప్రభావం, క్యాన్సర్, గుండె జబ్బులతో మరణిస్తున్నారు. పంటి జబ్బులు, పంటి చిగుళ్ళ జబ్బులు పొట్టలో పుండ్లు, మెదడులో రక్తనాళాలు చిట్లటం వంటి జబ్బులు వస్తాయన్నారు. ధూమపాన వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యమే మహాభాగ్యం అనే కరపత్రాన్ని జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ కరపత్రాన్ని పారిశ్రామిక ప్రాంతాల్లోనూ, కొండపల్లి ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో పంపిణీ చేశారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జెవివి కొండపల్లి శాఖ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, జె.వి.వి కొండపల్లి అధ్యక్షులు ఎస్.నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సర్దార్ సాహెబ్, జెవివి జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి

ఎపి రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ జూన్ నుండి ప్రారంభం కాబోతుందని చిన్న సన్నకారు రైతులు కోటి ఆశలతో దుక్కి దున్ని వ్యవసాయానికి అనుకూలంగా భూమిని రైతులు ఆరుగాలం కష్టపడి ఈ ఖరీఫ్‌లోనైనా మంచి పంట పండించాలని ఆశిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా నకిలీ లేని నాణ్యమైన వరి మిర్చి పత్తి విత్తనాలను రైతులకు అందించాలని మార్కెట్లో ప్రైవేటు వ్యక్తులు నకిలీ విత్తనాలను రైతులకు ముట్ట చెప్పాలని చూసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ 5 లక్షలకు పెంచి రైతులను వచ్చే నూతన ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

మాట్లాడుతునన పి.వి.ఆంజనేయులు

ఎ.కొండూరు రైతులకు రావాల్సిన బాకీలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి, వెంకటరెడ్డి, రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయకులు గుంటుపల్లి వీరభద్రం, ఎస్ అలీబాబా, ఆలేటి విఠల్‌రావు పాల్గొన్నారు.

మహిళలు సాధికారత దిశగా అడుగులు వేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళలు తమలోని సృజనాత్మకశక్తికి పదును పెట్టినప్పుడు సాధికారతను సాధించగలరని కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీ సెంటర్, క్రీడా విభాగం, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వేసవిని పురస్కరించుకొని మహిళలకు, చిన్నారులకు నిర్వహించిన ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఉసిరిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కెబీఎన్ కళాశాల ఆరు దశాబ్దాలుగా సామాజిక వికాసానికి పాటుపడుతుందన్నారు. అదే క్రమంలో సమాజంలోని మహిళల వికాసానికి అండగా ఉంటుందని వివరించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతులను మహిళలు ఇష్టంగా ఉత్సాహంగా నేర్చుకోవటం ఆనందంగా ఉందన్నారు. జూనియర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శశికళ మాట్లాడుతూ ఈ విధమైన ముందడుగు మహిళల్లో ఎంతో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో 15

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అంశాల్లో మహిళలకు పది అంశాల్లో చిన్నారులకు సుమారు మారు 2,500 మంది మహిళలు, చిన్నారులు ఉచిత శిక్షణా తరగతులకు హాజరయ్యారన్నారు. సుమారు ఐదు సంవత్సరాల చిన్నారి నుంచి 50 సంవత్సరాల మహిళ వరకూ ఈ తరగతులను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ సుభాషిణి ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జి కష్టవేణి, ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ వి.శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతికాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

విత్తన షాపులు తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : ఎంఆర్ పి ధరలకు మించి విత్తన అమ్మకాలు జరిపినా, బిల్లు ఇవ్వకుండా అమ్మకాలు జరిపినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మండల అధికారిణి పి. పద్మం డీలర్లను హెచ్చరించారు. తిరువూరు పట్టణంలోని వివిధ విత్తనాల షాపులను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. నిల్వవున్న స్టాకును రిజిస్టర్లో నమోదైన స్టాక్ వివరాలను ఆమె పరిశీలించారు. రోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని డీలర్లను ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన డీలరు వద్ద మాత్రమే బిల్లు తీసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని, బయట లూజులో దొరికే నాసిరకం విత్తనాలు గానీ, లైసెన్సు లేని వారి నుండి అమ్మే విత్తనాలు గాని కొని మోసపోవద్దని సూచించారు. విత్తనాలు కొన్న బిల్లును పంట పూర్తయ్యే వరకు జాగ్రత్తగా దాచుకుని ఉంచుకోవాలని కోరారు.

సీతాబాయికి నివాళి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ఎం.జి.హెచ్. పాఠశాల వ్యవస్థాపకులు వేముల కేశవరావు సతీమణి ఎం.జి. హై స్కూల్ కరస్పాండెంట్ వేముల సీతాబాయి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు. నందిగామ వైసిపి అభ్యర్థి మొండితోక జగన్ మోహన్‌రావు శుక్రవారం సీతాబాయ్ మృత దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పొగాకుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ: ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా నగరంలోని ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ హాస్పిటల్ నిర్వహణా కమిటీ చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ రమేష్ బాబు పొగాకు వాడటం వలన కలిగే దుష్ఫలితాలను తెలిపారు. పొగాకు, సిగరెట్ త్రాగడం వలన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోంది అన్నారు.అంటే కాదని ప్రాణాంతకం కూడా అవుతుందని అన్నారు. ఆయుష్ హాస్పిటల్ పల్మోనాలజి స్ట్ డాక్టర్ ఎం. ఎస్.గోపాలకృష్ణ మాట్లాడుతూ పిల్లలలో పొగాకు వాడకం ఎక్కువగా ఉన్నందున ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది పిల్లలను పొగాకు నుండి కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్., హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోవుల షెడ్డు నిర్మాణానికి వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం: నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో గోవుల షెడ్డు నిర్మాణానికి రూ.50వేలు వితరణగా వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ జయప్రకాష్ బాబు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన కొమ్మల బసవయ్య నాయుడు హైమావతి జ్ఞాపకార్థం కుమార్తె శేష దుర్గ, శ్రీధర్లు ఈ నగదును అందజేసినట్లు తెలిపారు. అనంతరం శ్రీ స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గోవులకు గాయాలు

ప్రజాశక్తి - గంపలగూడెం: ఓ ఆగంతకుని తప్పిదం వల్ల గోవులు గాయాలపాలైన సంఘటన కొనిజర్ల గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన కంచేటి నాగేశ్వరరావుకు చెందిన గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో రెండు దగ్ధమయ్యాయి. సమీపంలో కట్టేసి ఉన్న రెండు గోవులు తీవ్రగాయాల పాలయ్యాయి. ఈ విషయమై గ్రామస్తులు తిరువూరు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయితో పాటు మక్కపేట గ్రామంలో విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణి, జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ అధికారి భవాని, స్థానిక వ్యవసాయ అధికారి ఎం. రవికుమార్ తనిఖీలు నిర్వహించి పత్తి, మిరప విత్తనాలకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో అన్ని షాపుల్లో కలిపి 4,500 విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. విత్తన డీలర్లు ఎవరైనా అనుమతి లేని విత్తనాలను వాడిన అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు.

తనిఖీ చేస్తున్న అధికారులు

ఎండలతో బెజవాడ బెంబేలు

- మరోవైపు కలుషిత నీరు, లోపించిన పారిశుధ్యం
- వ్యాధులతో అల్లాడుతున్న ప్రజలు
- బయటకు రావడానికి సాహసించని జనం

ప్రజాశక్తి-విజయవాడ

ఒక వైపు ఠారెత్తిస్తున్న ఎండలు... మరోవైపు కలుషిత నీరు... లోపించిన పారిశుధ్యం... ప్రబలుతున్న రోగాలతో బెజవాడ వాసులు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో జనం బయటకు రావడానికే జంకుతున్నారు. గురు, శుక్రవారాల్లో అత్యధికంగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు గంట-గంటకు పెరుగుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. శుక్రవారం 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. సాయంత్రం 6 గంటల తరువాత కూడా వేడి గాలులతో ప్రజలు ఉక్క తీతకు తట్టుకోలేకపోతున్నారు. ధైర్యం చేసి ఇళ్లల్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఎంత ముఖ్యమైన పని అయినప్పటికీ ఉదయం 9 గంటల లోపు, సాయంత్రం 6 తరువాతనే పనులు బయటకు వస్తున్నారు.. ఇటువంటి పరిస్థితుల్లో విజయవాడ నగరపాలక సంస్థ కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. జనం రద్దీగా ఉండే ముఖ్య కూడళ్లలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ముఖ్యమైన హైల్యాండ్స్‌లో, కూడళ్లలో... వాటర్ పౌంటేన్ల ద్వారా నీటి తుప్పర్లతో రాకపోకలు జరిపే జనాలకు కొంత ఉపశమనం కల్పించే చర్యలు తీసుకోవడం పూర్తిగా విస్మరించారు. ప్రజారోగ్య విభాగం, పిహెచ్‌సి సెంటర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, డయేరియా నుంచి ప్రజలను కాపాడేందుకు కనీస జాగ్రత్తలు కూడా తీసుకోని పరిస్థితి తయారయింది. మీడియాలో వచ్చే కథనాలు నమ్మవద్దని నగరపాలక సంస్థ అధికారులు స్టేట్‌మెంట్స్ ఇస్తూ...వారు చేయాల్సిన కనీస కర్తవ్యాలను కూడా విస్మరించారనే చర్చ నగర ప్రజల్లో నడుస్తుంది. ఎండల తీవ్రతకు ఇరుకైన ఇళ్లల్లో ఊబకాయం కల్గిన వారు, హృద్రోగ వ్యాధి గ్రస్తులు, చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అవుతూ వారి అవస్థలు అంతా ఇంతా కాదన్నట్లుగా బాధపడుతున్నారు. నీరు ఎంత సేవించినా డీ-హైడ్రేడ్ అవుతూ నీరసించిపోతున్నారు. థైరాయిడ్, ఇతర వ్యాధి గ్రస్తులు తట్టుకోలేకపోతున్నారు. మండుతున్న ఎండలు... వడగాలులకు ప్రజలు పగలు ప్రయాణాలు చేయడం తగ్గిపోయింది. ఉదయం 10 గంటల నుంచే భగ భగ మండుతున్న ఎండల తీవ్రతకు చిన్నారులు, వృద్దులు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. జనం లేక రహదారులు బోసిపోతున్నాయి. ఎండల్లో రహదారిపై

ద్విచక్రవాహనంపై, సైకిల్‌పై ప్రయాణించాలంటేనే సెగల పొగల మధ్య వేడిని తట్టుకోలేక గగ్గోలు పెడుతున్నారు. అబ్బో... ఈ ఎండలు ఏంట్రా అనే పరిస్థితి తయారయింది. ఒక పక్కన ఎండలకు ఉక్కిరిబిక్కిరి జనం మరొక వైపున కలుషిత నీటితో పలు వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా విజయవాడ నగరంలో కలుషిత నీటి బారిన పడి జనం డయేరియాతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికే విజయవాడ నగరంలో ఏడుగురు మృతి చెందినట్లుగా బాధిత కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తెలుపుతున్న దానిని బట్టి వార్త కథనాలు అందుతున్నాయి.వాంతులు, విరోచనాలతో వందల సంఖ్యలో డయేరియా రోగులతో ప్రయివేటు వైద్యశాలలు కిటకిటలాడుతున్నాయి. నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న కలుషిత నీరు తాగి పేదలు రోగాల బారిన పడుతున్నా...అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో ఎటువంటి చలనం ఉండటం లేదనే విరమ్శ లేకపోలేదు. మొగల్రాజపురం, సింగ్‌నగర్, కండ్రిక, పాయకాపురం, వాంబేకాలనీ, కృష్ణలంక, రామలింగేశ్వర్‌నగర్, వన్‌టౌన్‌లోని ఆయా ప్రాంతాల్లో కలుషిత నీరే గతి అన్నట్లుగా తయారయింది. సరైన క్లోరినేషన్ లేక, నీటి నమూనాలు పరీక్షలు సరిగా చేయక, దుర్వాసన, మట్టితో కూడిన నీటిని తాగాల్సి వస్తోందని, దీంతో మండుతున్న ఎండలకు నీరశిస్తున్న ప్రజలు త్వరగా వాంతులు, వీరోచనాల బారిన పడుతున్నారని డాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కష్టజీవులకు ఈ ఎండలు ఆశనిపాతంగా తయారయ్యాయి. జీవన సమరంలో బయటకు వెళ్లి పనులు చేయక తప్పడం లేదు. పని ప్రదేశాల్లో అనువైన పరిస్థితులు లేక, కలుషితమైన నీటిని తాగుతూ ప్రజలు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా కూడా లేకపోలేదు. ఎన్‌టిఆర్ జిల్లాలోని క్లోరిన్ బాధిత ప్రాంతాలైన ఎ కొండూరు మండలంలోని గిరిజన గ్రామాల ప్రజలు ముఖ్యంగా డయేరియా, ఇతర వ్యాధుల బారిన పడుతున్నారు. ఇదే రీతిలో ఇతర మండలాల ప్రజలు ఎండలకు తల్లడిల్లిపోతూ... వ్యాధుల బారిన పడుతున్నప్పటికీ జిల్లా అధికారులు సోద్యం చూస్తున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు చూపిస్తున్న శ్రద్ద ...ఎండల్లో వ్యాధుల బారిన పడుతున్న ప్రజల కష్టాలను పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శ ఉంది. ఇప్పటికైనా అధికారులు కదిలి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

వేధిస్తున్న తాగునీటి సమస్య



ప్రజాశక్తి-గన్నవరం: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తరాదని ఉన్నతాధికారులు పేర్కొంటున్నా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్య నేటికీ పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు ఇక్కట్ల పాలవుతున్నారు. కేసరపల్లి శివారు వెంకట నరసింహపురం లో మంచినీటి సమస్య నివాసితులను వెంటాడుతోంది. గజంలోతులో పైపులు ఉండటంతో ఏదైనా సమస్య వస్తే రోజుల తరబడి నీటి కోసం ఇబ్బంది పరిస్థితి కొనసాగుతోంది. ఈ సంవత్సరం ఆ గ్రామస్తులు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులదష్టికి సంవత్సరాల తరబడి తెచ్చినా, పరిష్కార మార్గం నేటికీ కనపడలేదంటే అక్కడ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీనిపై గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులకు సైతం మొరపెట్టుకుంటూనే ఉన్నారు. ఈ సమస్య పరిష్కారా నికి సాంకేతిక కారణాలు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్య గత ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్నా అధికారులలో స్పందన కనపడటం లేదన్నది బహిరంగ రహస్యం. సుమారు 1500 గహాల్లో ఉండే రెండు వేలమంది జనాభాకు తాగునీటి ట్యాంక్ ఒకటే ఉండటంతో పంచాయతీ వదిలే సమయానికి అందరూ మోటార్లు వేస్తేనే నీరు వచ్చే పరిస్థితి ఉంది. పబ్లిక్ కొళాయిల వద్ద నీరు రాకపోవడంతో జీవనం కష్టమవుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసరపల్లి ప్రధాన గ్రామానికి దరిదాపు మూడు కిలోమీటర్ల పైగా దూరంగా ఉన్న ఈ శివారు గ్రామానికి గల తాగునీటి సమస్యను సంబంధిత శాఖ అధికారుల దష్టికి తెచ్చిన నిరుపయోగంగానే ఉంటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో నిర్ణీత సమయంలోనే నీరు విడుదల చేసినప్పుడు సగం మందికి నీరు అందడం లేదు. తాగునీటిని ఊరు బయట గల ప్రైవేట్ ఆర్వో ప్లాంట్ వద్దకు వచ్చి అందరూ తీసుకెళ్లలేని పరిస్థితి దాపురిస్తోందని చెప్తున్నారు. అధికారులు మానవతా దక్పథంతో ఆలోచించి గ్రామంలో అవసరమైన పైపులను బిగించాలని సూచిస్తున్నారు.ఈ సమస్యపై సిపిఎం నాయకులు బాబావలి మాట్లాడుతూ.. నీటి సమస్య పరిష్కారంకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలోని ఒకటి రెండు రోడ్లకు వేరే బోరు వేసి పైపులైన్ వేసామని అధికారులు చెప్పడం తప్ప చేయలేదు. ఎండలు ముదిరితే నీరు అందడం లేదు. ఈ కాలనీలో ఎక్కువ శాతం మంది పేదలు ఉంటున్నారని, మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

నేరాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు: చెడువ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో ఫోన్ పే, పేటీఎం, ఇతర గేట్వేల ద్వారా డబ్బు చెల్లించనట్టు చూపించే యాప్‌లను డౌన్లోడ్చేసి వ్యాపారులను మోసం చేస్తున్న ముగ్గురు యువకుల ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్టు ఉయ్యూరు సీఐ మహ్మద్ హబీబ్ బాష తెలిపారు. వివరాల ప్ర కారం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర టైర్షాపుకు ఓ యువకుడు వచ్చి పల్సర్ బైక్ 220 టైర్, యాక్టివా బైక్కు టైరు తీసుకుని ఫోన్పే, పేటీఎం ద్వారా డబ్బు చెల్లిస్తానని చెప్పి ఫోన్లో ఏదో చేసినట్టు వ్యవహరించి డబ్బు చెల్లింపు అయిపోయిందని నమ్మపలికాడు. అనుమానం వచ్చిన టైర్ షాపు యజమాని వెంటనే తన ఫోన్లో పేమెంట్ చూసుకోగా ఎటువంటి డబ్బు, మెసేజ్ రాకపోవడంతో అతనిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి యువకునిపై ఫిర్యాదు చేశాడు. దీంతో సీఐ, ఎ స్సై గణేశ్కుమార్ అతనిని విచారించగా కైకలూరుకు చెందిన షేక్ రబ్బాని అలియాస్ నిఖిల్ మోసం చేస్తున్న ముఠా గుట్టు విప్పాడు. దీంతో సంబంధం ఉన్న మరో ఇద్దరు యువకులు సింగవరపు దుర్గాప్రసాద్, షేక్ ఇస్మాయిల్ను పట్టుకుని వీరి వద్దనుంచి మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్టు తెలిపారు.

4న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, తదుపరి ఎటువంటి అవాంచనీ య సంఘటనలు, అల్లర్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని సీఐ హ బీబ్ బాష అన్నారు. పట్టణ పరిధిలో రౌడీ షీట్ ఉన్న వారిని స్టేషన్కు పిలిపించి మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రోడ్డు పనులు ప్రారంభించాలి : టిడిపి

ప్రజాశక్తి-కోడూరు: నిలిచిన కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కోడూరు టిడిపి కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణానికి 16.80 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రచారం చేసి ఎన్నికల సమయం అయ్యేంతవరకు రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు నత్తనడకన రోడ్ పనులు చేసి ఎన్నికల అవగానే రహదారి పనులు నిలిపివేయటం సరి కాదని తెలిపారు. రహదారి నిర్మాణం మధ్యలోనే నిలిపివేయడంతో వాహనదారులు రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలు వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి, ఇది స్థానిక ప్రజాప్రతినిధుల వైఫల్యమా ,కాంట్రాక్టర్ వైఫల్యమో విచారించి వెంటనే రోడ్డు పనులు చేపట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అద్దంకి పాండురంగారావు, గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జున రావు, మేడ శివాజీ, కాగిత ప్రసాద్,తాత పోతురాజు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరావు, వరికూటి భాస్కరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ బస్సులో పొగలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. శుక్రవారం కాకినాడ డిపోకి చెందిన ఇంద్ర బస్సు నుండి పొగలు వ్యాపించాయి. బస్సు కాకినాడ వెళుతుండగా గన్నవరంలో పొగలు వచ్చాయి. అప్రమత్తతతో బస్సుని డ్రైవర్ పక్కకు ఆపాడు. విజయవాడ నుండి సుమారు 40 మంది ప్రయాణికులతో బస్సు బయలుదేరింది. డీజిల్ లీకు కావడం వల్ల పొగలు వ్యాపించాయి. ఎటువంటి నష్టమూ జరగకపోవడంతో జనం ఊపిరిపీల్చుకున్నారు.

సర్టిఫికెట్టు అందుకుంటున్న బాలుడు

ముగిసిన వేసవి క్రికెట్ శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణా డిస్ట్రిక్ట్ అడక్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రినాథ రాజు చైర్మన్ అడాక్ కమిటీ కృష్ణ జిల్లా డిస్ట్రిక్ట్, సీనియర్ కోచ్ మహేంద్ర కుమార్, శంకర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరంలో పిల్లలందరికీ మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రినాథ రాజు మాట్లాడుతూ మొత్తం అన్ని సబ్ సెంటర్లో కలిపి సుమారుగా 500 మంది ఈ క్యాంపులో పాల్గొన్నారని అన్నారు .ఈ క్యాంపు ద్వారా రాబోయే రోజుల్లో మంచి యువకులు క్రికెటర్లు కృష్ణా డిస్ట్రిక్ట్‌కి అందుబాటులో ఉంటారని వాళ్ళు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరం ఇంత విజయవంతంగా జరిగేందుకు ఇంతమంది పిల్లలు హాజరయ్యేందుకు తల్లిదండ్రులు ఒక ముఖ్య కారణం అని పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కోచ్‌లను ఈ వేసవి క్యాంపులో పనిచేసిన వారందరిని అభినందించారు.

రంగుమారిన నీళ్లతో ఆందోళనలో ప్రజలు

మున్సిపల్‌కమిషనర్‌కు ఫిర్యాదు

నమూనాలు సేకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

32 డివిజన్ అయోధ్య నగర్, రామలింగేశ్వర పేట, శాంతి నగర్, డోంకరోడ్, తదితర ప్రాంతాల్లో పసుపు రంగు నీరు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగునీరు కూడా కలిసిపోతుందని ఈ విషయమే స్థానిక ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో జోనల్ కమిషనర్ వాటర్ సప్లై డిఇ, ఎఈ ప్రాంతాన్ని పరిశీలించి మంచినీటి నమూనాలు సేకరించారు. సిపిఎం ఫ్లోర్ లీడర్ బి సత్తిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో మంచి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారని వందల సంఖ్యలో అనారోగ్యాలతో వాంతులు విరోచనాలతో ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు. రంగు మారిన మంచినీరు ప్రజలకు ఆందోళన కలిగిస్తుందన్నారు. మంచినీటి ప్లాంట్ సక్రమంగా చేయించి మంచినీరు స్వచ్ఛంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. తీవ్రమైన వేసవిలో కూడా డివిజన్లో దోమల ఉధృతి తీవ్రంగా ఉందని పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని వెంటనే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ నాయకులు సిహెచ్.శ్రీనివాస్,టి.ప్రభుదాస్, ఐద్వా నాయకులు పద్మా తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

సరికొత్త అధ్యాయానికి నాంది శ్రీ సాయి సిద్ధార్థ

ప్రిన్సిపాల్ కందుల వెంకట్రావు

ప్రజాశక్తి - నందిగామ : విద్యా రంగంలో అనేక అపజయాలు అదిక మించి 2024-25 విద్యా సంవత్సరం నూతన సరికొత్త ప్రణాళికలతో ప్రతిష్టాత్మకంగా శ్రీ సాయి సిద్ధార్థ విద్యా సంస్థల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల వెంకట్రావు, సెక్రటరీ- కరెస్పాండెంట్ శాంతి శ్రీ తెలిపారు. వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యా రంగంలో 25 సంవత్సరాలుగా విద్యార్థుల విజయాలే తమ విజయాలుగా భావించి ఎందరో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి దేశ విదేశాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి నందిగామలో ఇంటర్మీడియట్ కోర్సులతో పాటు వివిధ కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలనే దృఢ సంకల్పంతో తల్లి దండ్రులు, పూర్వ విద్యార్థుల ఆకాంక్ష మేరకు సమర్థమైన అధ్యాపకులతో కాలేజి ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా సంవత్సరంలో ఎసి క్యాంపస్‌లు లేని రోజుల్లో అతి సాధారణ విద్యార్థులతో స్టేట్ ఫస్ట్ మార్క్ అప్పట్లో సాధించిన ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు సాయి సిద్ధార్థ్ విద్యా సంస్థలు అని పేర్కొన్నారు. ఐఐటీ, నీట్, ఐఐఐటీ, సెంట్రల్ యూనివర్శిటీ లైన విట్, కోయల్ యు, యస్ ఆర్ యమ్, ఎయు,ఎయన్ యు, యస్ వి యు వంటి వాటిలో తమ విద్యార్థులు సీట్లు సాధించారని తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ స్కూలు ఆధునీకరించి లక్షలాది రూపాయల వ్యయంతో కళాశాల గుర్తింపు కోసం

అ ద న వు

గదులతో రెండో ఫ్లోర్ నిర్మించినట్లు తెలిపారు.

అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు.

ఆక్స్ ఫర్డ్ స్కూలు రీ ఓపెనింగ్...

నందిగామ పల్లగిరి కొండ పక్కన ఉన్న ఆక్స్ ఫర్డ్ స్కూలు రీ ఓపెనింగ్ చేస్తున్నామని పాఠశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ డాక్టర్ తలశిల శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. పాఠశాలను నూతనంగా రంగులు వేసి ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యా రంగంలో విశేష అనుభవం గడించి ఎన్నో వేల మందికి విద్యా బుద్ధులు నేర్పి, వారి ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ప్రముఖ విద్యా వేత్త స్వీయ పర్యవేక్షణలో 2024-25 విద్యా సంవత్సరం నుండి నూతన యాజమాన్య సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుండి పదో తరగతి వరకు సిబిఎస్ఇ కరికులామ్‌ను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఎసిఎ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ

- కృష్ణా జట్టు శుభారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

ఎసిఎ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్ -19 వన్డే క్రికెట్ పోటీలు శుక్రవారం నుండి మూలసాడులోని క్రికెట్ గ్రౌండ్స్‌లో ప్రారంభమయ్యాయి. కృష్ణా జిల్లా - వెస్ట్ గోదావరి జిల్లా జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో కృష్ణా జిల్లా జట్టు 164 పరుగుల ఆ ధిక్యతతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కృష్ణా జిల్లా జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన కృష్ణా జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. జట్టులోని ఎ.బ్రహ్మ తేజ ఒక సిక్సర్, 11 బౌండరీలు, సహాయంతో 122 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ వై.సందీప్ 36 పరుగులు, ఎ.సుసంకీర్త 30 పరుగులు చేశారు. వెస్ట్ గోదావరి జట్టు బౌలర్లు యు.ఎ.వి.వర్మ 37 పరుగులిచ్చి మూడు వికెట్లు, కె.ఎస్.ఎన్.రాజు 13 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 286 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన వెస్ట్ గోదావరి జట్టు 32.1 ఓవర్లలో 121 పరుగులకే అంతా అవుటయ్యారు. జట్టులోని మునీష్ వర్మ 32, జాన్ రిచర్డ్ 25, పరుగులు చేశారు. కృష్ణాజట్టు బౌలర్లు వై.ప్రమోద్ 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, టి.శివ కుమార్ 16 పరుగులిచ్చి మూడు వికెట్లు, వై.సందీప్ 29 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసుకున్నారు.

పివిఆర్ ఐకాన్స్ థియేటర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

అతిపెద్ద ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ అయిన పీవీఆర్ ఐనాక్స్ మచిలీపట్నంలో ప్రారంభిస్తున్నట్లు, 872 మంది ప్రేక్షకులు పట్టే సామర్థ్యం ఉన్న థియేటర్‌గా రూపొందించినట్లు పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజిలీ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కొత్త మల్టీప్లెక్స్‌లో అధునాతనమైన 3డీ ఫ్రీడొఓ లైట్ టెక్నాలజీతో పాటు విలాసవంతమైన, సౌకర్యవంతమైన స్లైడర్లు, ఆప్టిమైజ్డ్ కంఫర్ట్ కోసం రెక్లైనర్ కుర్చీలు కూడా ఉన్నాయని తెలిపారు. డాల్బీ ఏటీఎం ఓఎస్ ఆడియో, 2కే ప్రొజెక్టర్ల వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఆడియ అనుభవం కూడా ఉంటుందన్నారు. రానున్న కాలంలో ఇంకా మరెన్నో సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్ సంజీవ్ కుమార్ బిజిలీ పాల్గొన్నారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవం

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంతకాల సేకరణ, పత్రికా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డైరెక్టర్ ఎం.శైలజ, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ యన్.రత్నకుమార్, రైల్వే రక్షక్ చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ ప్రభాత్ రంజన్ ముందుగా నవజీవన్ బాల భవన్ రూపొందించిన పొగాకు వ్యతిరేక పోస్టర్‌ను ఆవిష్కరించారు, సంతకాల సేకరణలో భాగంగా 'బాలలను రక్షిద్దాం - పొగాకు పరిశ్రమల జోక్యం నుండి' అని మొట్ట మొదటి సంతకం చేశారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ యన్.రత్నకుమార్ మాట్లాడుతూ నవజీవన్ బాల భవన్' ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా పట్టణంలోని అనేక చోట్ల పొగాకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య అతిధి మాట్లాడుతూ ధూమపానానికి స్వస్తి చెప్పి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రైల్వే రక్షక్ చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రభాత్ రంజన్, అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్, కె.ప్రియాంక, డి.వెంకటేశ్వరరావు, నీతోడు మానసిక వికాస కేంద్రం సైకాలజిస్ట్ జి.అనూష, ప్రయాణికులు పాలొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

ప్రజాశక్తి - మైలవరం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే సంపత్ కుమార్ పేర్కొన్నారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో స్థానిక లక్కిరెడ్డి హనుమరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌండ్ల వారీగా కౌంటింగ్ ప్రక్రియ పొందుపరిచిన ఫార్మాట్లపై ఆర్వో, అబ్జర్వర్లు సంతకాలు అయిన తర్వాతనే ఫలితాలను తెలపాలన్నారు. 4న సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రంలోతమకు కేటాయించిన విధులలో హాజరు కావాలని సూచించారు. కౌంటింగ్ హాలుకు మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు లెక్కింపు కేంద్రానికి సొంత వాహనాలను తీసుకురాకూడదని ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వాహనాల్లో రావాలని సూచించారు. కౌంటింగ్ డ్యూటీలో పాల్గొనే సిబ్బంది తమ ఐడి కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ వో లు, టేబుల్ ఇన్చార్జులు, టీం సభ్యులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

సోనీ నుండి నూతన వైర్‌లెస్ మైక్రోఫోన్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

ఎలక్ట్రానిక్స్ కంపెనీ సోనీ నుండి నూతనసిరీస్ వైర్‌లెస్ మైక్రోఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సోనీ షోరూమ్ మేనేజర్ కె.ఎస్.రామారావు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సోనీ డబ్ల్యుఎస్, వైర్‌లెస్ మైక్రోఫోన్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక మైక్రోఫోన్‌లు తేలికపాటి డిజైన్‌తో అధిక నాణ్యత గల సౌండ్ క్యాప్చర్‌ను అందిస్తాయన్నారు. ఈసీఎం డబ్ల్యు 3, ఈసీఎం డబ్ల్యు3ఎస్ మోడల్స్ వివిధ షూటింగ్ దృశ్యాలతో అత్యుత్తమ ఆడియో రికార్డింగ్‌ను అందించే సామర్థ్యం ఉందన్నారు. రానున్న కాలంలో సోనీ మరిన్ని మైక్రోఫోన్లను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.